
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 1 డిసెంబరు 2023 పేజీలు 8

- మన్ననూర్, వంకేశ్వరంలో బిఆర్‌యస్, కాంగ్రెస్ బాహాబాహీ
- అక్కడక్కడ చెదురు ముదురు ఘటనలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 70 శాతం పోలింగ్

# ఎన్నికల పోలింగ్ ప్రశాంతం




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** చెదురు ముదురు సంఘటనలు మినహా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలోని మన్ననూర్, వంకేశ్వరం, వంగూర్ గ్రామాలలో ఎన్నికల పోలింగ్ సందర్భంగా బిఆర్‌యస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య గొడవలు జరిగాయి. ఒకరిపై ఒకరు రాళ్ళతో దాడి చేసుకుని బాహాబాహీకు దిగారు. దీంతో పోలిసులు రంగప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదర గొట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్‌కాలనిలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద అధికార పార్టీకి చెందిన నాయకులు దొంగ ఓట్లు వేస్తున్నారని సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి పోలింగ్ కేంద్రం వద్ద అభ్యంతరం తెలిపారు. దీంతో అధికార పార్టీకి చెందిన నాయకులు రాజేందర్ రెడ్డి పై దాడికి దిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలు మినహా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. దాదాపు 70 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. గురువారం మిగతా 2లో

# నైతిక విజయం కాంగ్రెస్‌దే



డబ్బులు పంపిణీ చేస్తూ పట్టుబడ్డ చెన్నై షాపింగ్ మాల్ ఉద్యోగులు

- డబ్బులు పంచుతూ పట్టు బడ్డ బిఆర్ఎస్
- ఎమ్మెల్యే మర్రి కుమారుడిపై తిరగబడ్డ జనం
- నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ బిఆర్ఎస్ నువ్వానేనా
- సైలెంట్ ఓటింగ్‌తోఅంతుపట్టని నాడి



వాహనాలను తనకీచేస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గంలో స్వల్ప సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా పూర్తయింది. ఓటర్లు అత్యధిక శాతం సైలెంట్ ఓటింగ్ చేయడంతో ఓటర్ నాడి అంతు చిక్కనిదిగా మారింది. కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు నువ్వానేనా అన్నట్లు బరిలో నిలిచారు. పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో ప్రధానంగా ముందు రోజు రాత్రి నియోజకవర్గం వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు విచ్చల విడిగా డబ్బులుపంపిణి చేయడం ఆపార్టీ ఓటమి భయం ఏస్థాయిలో ఉందో ఇట్టే గుర్తించవచ్చం టున్నారు. దొరకని ఓటర్ నాడి పార్టీల గెలుపోటములను ఏదిశకు చేరుస్తుందో అంతుపట్టనప్పటికి డబ్బులు మద్యంవిచ్చల విడిగా పంపిణి చేస్తూ పట్టుబడిన బిఆర్ఎస్ పార్టీకి నైతికంగా ఓటమిని అంగీకరించినట్లుగా భావిస్తున్నారు.

**డబ్బులు పంపిణిచేస్తూ పట్టుబడిన బిఆర్ఎస్..** బుధవారం రాత్రి నాగర్‌కర్నూల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఓటర్లకు డబ్బులు పంపిణిచేస్తూ రెడ్ హ్యాడెడ్‌గా దొరికి పోయారు. పట్టణంలోని గీతాంజలి స్కూల్ ప్రాంతంలో ఎమ్మెల్యే మర్రిజనార్ధన్ రెడ్డికి చెందిన చెన్నైయ్ శాపింగ్ మాల్‌కు చెందిన ఉద్యోగులు నగదు పంపిణి చేస్తుండగా కాంగ్రెస్ కార్యకర్తలు పట్టుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓ గ్రూప్ క్రియేట్ చేసి గ్రూప్‌లీడర్ లోకేషన్ క్రియేట్ చేసిన చోటికి వెళ్లి నగదు పంపిణి చేశారు. పట్ణంలోని మరికొన్ని చోట్లకూడా ఇలా డబ్బులు పంపిణిచేస్తూ పట్టుబడ్డారు. బిఆర్ఎస్ డబ్బుల పంపిణికి పరోక్షంగా పోలీసుల సహకారం లభించిందన్న ఆరోపణలకు వారు వ్యవహరించన తీరు స్పష్టం చేసింది. డబ్బులు పంపిణిచేస్తుఆన్న వారిని పట్టుకున్న ప్పుడు ఆపరిసరాల్లో నేత ఉండటం బిఆర్ఎస్‌కు చెందిన కొందరు ప్రజా ప్రతినధులు, వారి కుటుంభ సభ్యులు ఇతర కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలతో ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు బిఆర్ఎస్‌నేతల పట్ల ఉదాసీనంగా వ్యవహరించడ మేగాక కాంగ్రెస్ కార్యకర్తలను కొట్టడం జరిగింది. తెలకపల్లి మండలం ఆ లేరు పెద్దూరు సమీపంలో రాత్రి డబ్బులు 2లో

# ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించాలి

## - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల మేజర్ న్యూస్:** ఎన్నికల అనంతరం వచ్చిన ఈవీఎంలను బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్లను క్రమ పద్ధతిలో తీసుకొని స్ట్రాంగ్ రూమ్ కు తరలించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. గురువారం ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో తాసిల్దారులు, టేబుల్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల నుండి వచ్చిన వివి ప్యాట్ బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్లను క్రమ పద్ధతిలో మీకు ఇచ్చిన లిస్టు ప్రకారం చెక్ చేసుకోవాలన్నారు. ఇ వి ఏం ఓపన్ చేయకుండ సిరియల్ నెంబరు కరెక్ట్ గా ఉందా లేదా అన్నది చెక్ చేసుకోవాలన్నారు. ఎక్కడైనా మారి ఉంటె మా దృష్టికి తీసుకురావాలని, మాక్ పోల్ సర్టిఫికేట్ లో 50 ఓట్లు ఏ అబ్యార్ధికి ఎన్ని ఓట్లు అని రాసి ఉండాలని , ఎలక్షన్ బుక్ లెట్, 17ఏ ,17 సి ప్రకారం రిజిస్టర్లు అందజేయాలన్నారు. రిజిస్టర్ పోలింగ్ ఆఫీసర్ డైరీ తప్పక మిగతా 2లో

# అచ్చంపేట అసెంబ్లీ ఎన్నికలలో ఉద్రిక్తతల మధ్య పోలింగ్

## - పలు ప్రాంతాల్లో ఇరు వర్గాల ఘర్షణలతో అల్లర్లు. లాఠీఛార్జ్ చేసిన పోలీసులు





**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** అచ్చంపేట ఎస్సీ అసెంబ్లీ ఎన్నికలు గురువారం ఉదయం ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగాయి పోలింగ్ సమయం ఐదు గంటలకు ముగిసినప్పటికీ క్యూలో నిలబడి ఉన్న ఓటర్లకు అవకాశం కల్పించారు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకునెందుకు సర్వం సిద్ధం చేసిన అధికారులు మొదటగా ఉదయం ఐదు గంటలకు వివిధ పార్టీలకు చెందిన ఎజెంట్ ల సమక్షంలో పోలింగ్ ప్రిసైడింగ్ అధికారి. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ మెషిన్, వివి ప్యాట్, కంట్రొల్ యూనిట్ ల పనితీరు పరిశీలించి మాక్ పోలింగ్ నిర్వహించారు అనంతరం పూర్తి స్థాయిలో ఓటింగ్ ప్రక్రియను ఉదయం 7 గంటలకు ప్రారంభించారు సమస్యాత్మక ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినప్పటికీ పలు ప్రాంతాల్లో ఇరు వర్గాల ఘర్షణలతో అల్లర్లు జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది అల్లర్లను చెదరగొట్టడానికి లాఠీఛార్జ్ చేసిన పోలీసులు అమ్రాబాద్.పదర మండలాలలోని మన్ననూర్. వంకేశ్వరం గ్రామాలలో ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తల మధ్య తోపులాట ఘర్షణ చోటు చేసుకుంది అదేవిధంగా మరో మండలంలోని పోలింగ్ కేంద్రం వద్ద కార్యకర్తలు అత్యుత్సాహం కనబరిచిన విషయాన్ని గమనించిన పోలీసులు వారిపై లాఠీఛార్జ్ గులిపించారు కొన్నిచోట్ల రాలు రప్పలు విసురుకున్నారు శాంతియుత వాతావరణంలో ఓటింగ్ నిర్వహించేందుకు పోలీసులు తగిన చర్యలు తీసుకున్నారు కొన్ని కేంద్రాల వద్ద పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఓటింగ్ సరళిని పరిశీలించేందుకు కేంద్రాల వద్దకు చేరుకోవడంతో ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందని గమనించిన కార్యకర్తలు పార్టీల అభ్యర్థులను పోలింగ్ కేంద్రాల దగ్గరకు వెళ్లకుండా అడ్డుకున్నారు దీంతో పలు ప్రాంతాల్లో అల్లర్లు జరగడంతో అభ్యర్థిని మాత్రమే లోపలికి అనుమతించారు అక్కడక్కడ మినహా ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపిరామ్ తెలిపారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
1 డిసెంబరు 2023

## ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

(మొదటిపేజీ తరువాయి)

ఉదయం 7 గం॥ల నుండి పోలింగ్ ప్రారంభం అయింది. జిల్లా కేంద్రాలు, వివిధ పట్టణాలు గ్రామాలలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్ళి ఓట్లు వేశారు. ఉదయం మందకోడిగా సాగిన పోలింగ్ సాయంత్రానికి పుంజుకుంది. అధికారుల వర్గాల సమాచారం ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాలో 73.70% పోలింగ్ జరిగింది. అదేవిధంగా నారాయణపేట జిల్లాలో 67.70%, వనపర్తి జిల్లాలో 72.60%, నాగర్‌కర్నూల్ జిల్లాలో 70.80%, గద్వాల జిల్లాలో 73.60% పోలింగ్ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో రాష్ట్ర మంత్రులు యస్. నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వనపర్తిలో నిరంజన్ రెడ్డి మహబూబ్‌నగర్‌లో శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సమేతంగా ఓట్లు వేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బిజెపి అభ్యర్థి ఎపి మిథున్ రెడ్డిలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఆయా నియోజకవర్గాల్లో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు పోలింగ్ కేంద్రల వద్దకు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించాలి

(మొదటిపేజీ తరువాయి)



రాయాలన్నారు. టేబుల్ ఇన్చార్జిలు తనిఖీ చేసి తీసుకోవాలన్నారు. పిఓ ఇచ్చిన మెటీరియల్ను సరిచూసుకొని వారి ద్వారా డిక్లరేషన్ సంతకంతో రాయించుకోవాలన్నారు. అన్ని ఈవీఎంలను స్ట్రాంగ్ రూముకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్ , ఏ ఓ బద్రప్ప, ఏం ఆర్ ఓ నరేష్ తదితరులు ఉన్నారు.

## గోపాల్పేట మండలంలో 78 శాతం పోలింగ్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో గురువారంనాడు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి మండలంలో మొత్తం 78% పోలింగ్ జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు మండలంలో జయన్న తిరుమలాపురం పోలికపాడు గ్రామాల్లో అత్యధిక శాతం పోలింగ్ జరిగింది కాగా బుద్ధారం గ్రామంలో బిఎస్పి అభ్యర్థి మై బూస్ ఓటు వేశారు మండల పరిధిలోని జయన్న తిరుమలాపూర్ గ్రామంలో మాజీ మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డి ఓటు వేశారు.

## సజావుగా కొనసాగిన అసెంబ్లీ ఎన్నికలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో అన్ని గ్రామా లలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో పూర్తిగా సజావుగా సాగినట్టు, అడపాదడపా చిన్న సంఘటనలు మినహా పూర్తిగా స్వేచ్ఛ వతహావరణం లో నిర్వహించాం అని అధికారులు తెలిపారు, మండలం లోని రేవల్లి గ్రామంలోని భుత్ లలో లో,2037 ఓట్లు ,నాగపూర్ గ్రామంలో భూత్ లలో 1551ఓట్లు, శానా యీ పల్లి గ్రామంలో 770 ఓట్లు ,కేశం పెట్ గ్రామంలోని భుత్ 1556 ఓట్లు పడినట్టు అధికారులు సమాచారం ఇచ్చారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అబ్జర్వర్ కలెక్టర్

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గోపాలపేట మండలంలో ని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు అబ్జర్వర్ సోమేశ్ మిత్ర మల్హోత్రా జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ పరిశీలించారు మండలంలోని ఏదుల ఏదుట్ల గోపాలపేట గ్రామాల్లో జరుగుతున్న ఎన్నికలను పరిశీలించారు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగినట్లు తెలిపారు ఎలాంటి సంఘటన జరగకుండా చూసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.

## నైతిక విజయం కాంగ్రెస్‌దే

(మొదటిపేజీ తరువాయి)

పంపిణికి వెల్లిన ఎమ్మెల్యే కుమారుడు మర్రిశశిధర్ రెడ్డితోపాటు బిఆర్ఎస్ రాష్ట్రకార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్‌ను కాంగ్రెస్‌కార్యకర్తలు చుట్టు ముట్టడంతో పోలీసులు రంగప్రవేశం చేసి కాంగ్రెస్ కార్యకర్తలను చితకబాదారు. ఐనా ప్రజలు వెనక్కి తగ్గకుండా ఇద్దరు నేతలను తీవ్రంగా దూషించి దాడికియత్నించారు. నియోజకవర్గంలోనిపలు గ్రామాల్లో సైతం ఫోన్‌పే, నేరుగా బిఆర్ఎస్ డబ్బులు పంపిణిచేసింది.



నాగర్‌కర్నూల్‌లో కౌన్సిలర్ ఇంటిపై దాడికి బిఆర్ఎస్ నేతలు

**కౌన్సిలర్‌పై దాడికి విఫలయత్నం..**
నాగర్‌కర్నూల్ పట్టణం శ్రీనగర్ కాలనీకి చెందిన కౌన్సిలర్ జక్కా రాజ్‌కుమార్ రెడ్డిపై బిఆర్ఎస్ నేతలు దాడికి యత్నించారు. ఇటీవలే బిఆర్ఎస్‌నుండి సదరు కౌన్సిలర్ కాంగ్రెస్‌పార్టీలో చేరాడు. 144సెక్షన్‌ను అతిక్రమిస్తూ రాజ్‌కుమార్‌రెడ్డి ఇంటిపైకి బిఆర్ఎస్‌నేతలు భారీ ఎత్తున దాడికి వచ్చారు.చాలా సేపటివరకు అతను నివాసం ఉంటున్న ఇంటిబయటే ఉండిపోయి అతన్నిరెచ్చగొట్టి బయటకు రప్పించేందుకు యత్నించారు. ఎస్పీకి విషయంతెలపడంతో పోలీసులు రంగప్రవేశంచేసి ఇరువర్గాలను అక్కడినుండి పంపిచే యత్నం చేశారు. ఇతరవార్డులకు చెందిన బిఆర్ఎస్‌నేతలను అక్కడనుండి పంపించి వేయకుండా కాంగ్రెస్ కార్యకర్తలు కాలనీ వాసులనే పోలీసులు పంపించి వేశారు. ఈ విషయాన్ని పోలీసులను ప్రశ్నించడంతో బిఆర్ఎస్‌నేతలను కూడా పంపించారు. ఐతే బిఆర్ఎస్ నేతలు అక్కడనుండి వెల్లి పోయిన తర్వాత అక్కడికి వచ్చిన నాగర్‌కర్నూల్‌డిఎస్పీ బాదితుడైన రాజ్ కుమార్‌పైనే విరుచుకు పడ్డాడు.తనకు బిఆర్ఎస్ నేతలనుండి ప్రాణ హానీ ఉందంటూ రక్షణ కావాలని డిఎస్పీని కోరగా స్టేషన్‌కు వచ్చి రాసివ్వాలంటూ ఉచిత సలహా ఇవ్వడం పోలీసుల ఏకపక్ష వైఖరికి నిదర్శనం గామారింది. ముఖ్యంగా పోలింగ్‌కు మరికొద్ది సమయం ఉండగా డబ్బుల పంపిణితోపాటు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు ప్రయత్నిస్తున్న బిఆర్ఎస్ బ్యాచ్ ఒక్కటే కావడం ఎక్కడ గొడవ జరిగినా వారే దర్శనమిస్తున్నా పోలీస్‌లు మాత్రం వారి పట్లఉదాసీనంగా వ్యవహరించికాంగ్రెస్ కార్యకర్తలనే బెదిరించడం స్పష్టంగా కనిపించింది.

**వాహనాలనుతనకీ చేసిన ఎస్పీ..** పట్టణంలో బిఆర్ఎస్‌నేతలడబ్బుల పంపిణి దౌర్జన్య కర సంఘటనలపై కాంగ్రెస్ అభ్యర్థి కూచకుళ్ల రాజేష్ రెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదుచేశారు. దీంతో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పట్టణంలోని ప్రధాన రోడ్లపై వాహనాలను తనకీచేశారు. ఈ క్రమంలో రాంనగర్ కాలనీలో ఉన్న ఓ బిఆర్ఎస్ కౌన్సిలర్ ఇంట్లో పలువురు బిఆర్ఎస్‌నేతలు ఉండటంతో వారిని అక్కడినుండి పంపించివేశారు.

# వనపర్తి సెగ్మెంట్ లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్..

- వనపర్తి నియోజక వర్గం లో 77.54 ఓటింగ్..
- జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్:







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ చాలా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగగా దాదాపు 77.54 శాతం ఓటింగ్ పోల్ అయినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ సామరస్యంగా ప్రశాంతంగా జరగటంలో సహకరించిన నియోజకవర్గ ప్రజలు, ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఇతర ప్రాంతం నుంచి వచ్చిన భద్రతా దళాలు, జిల్లా యంత్రాంగానికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఉత్సాహంగా ఓటు వేసిన కొత్త ఓటర్లు.....వనపర్తి నియోజకవర్గంలో కొత్తగా ఓటు వచ్చిన యువతి,యువకులు ఉత్సహంతో తమ ఓటును వినియోగించుకున్నారు.ఓట్లు వేయడానికి పోలింగ్ కేంద్రం దగ్గర యువత బారులు తీరారు. తమకు నచ్చిన నాయకుని ఓట్లు వేసి ఫోటోలు దిగడానికి ఉత్సహం చూపారు.వనపర్తి నియోజకవర్గంలో ని 7మండలాల్లో కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువత ఎక్కువే. ఎక్కడ ఎలాంటి అవాఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

# పురిటి నొప్పులను సైతం లెక్కచేయకుండా ఓటు వేసిన గర్భిణి



**ఐజ మేజర్ న్యూస్ :** ఓటు హక్కు ఎంత విలువైనదో తెలిపేందుకు ఒక ఉదాహరణగా ఈ సంఘటనను చెప్పుకోవచ్చు చిన్నతాంద్రపాడు గ్రామం ఐజ మండలం కు చెందిన మాధవి గర్భిణి పురిటి నొప్పులు మొదలైన తరువాత హాస్పిటల్ కి తీసుకెళ్దాం అని ఇంట్లో వాళ్ళు అంటే హాస్పటల్ కి వెళ్లి వచ్చేసరికి ఓటింగ్ టైం అయిపోతుంది వెళదాం అని చెప్పి ఓటు వేసి హాస్పిటల్ కి వెళ్లి ఐజ ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ కాన్పు అయినది తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు ఈ సంఘటన తెలిసిన పలువురు మాధవిని మెచ్చుకోవడం తోపాటు ఆదర్శంగా నిలిచిందని ఎందరో కాళ్లు చేతులు అన్ని చక్కగా ఉన్నవారు కూడా ఓటు వేయడానికి బద్ధకసంగా ఉన్నారని అలాంటిది నొప్పులతో కూడా ఓటు వేసి ఓటు యొక్క ప్రాముఖ్యతను సమాజానికి తెలిపిన మాధవిని అభినందించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న 106 సంవత్సరాల వృద్ధురాలు



**వంగూరు మేజర్ న్యూస్.** మండల కేంద్రానికి చెందిన 106 సంవత్సరాల వృద్ధురాలు తెడ్లపల్లి కౌసల్యమ్మ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కును వినియోగించు కుందని పెద్ద కుమారుడు మాజీ సర్పంచ్ టీ ప్రకాష్ రావుతెలిపారు. వృద్ధురాలుకు సంతానపరంగా నలుగురు కుమారులు ముగ్గురు కుమార్తెలు గలరు. కాగా వంశవృక్ష పరంగా కుమారులు కుమార్తెల పిల్లలతో కలిపి 60 మంది కుటుంబ సభ్యులు ఉంటారని వారు తెలిపారు. వంద సంవత్సరాలు పైబడి జీవించేవారు చాలా అరుదుగా ఉంటారు. కానీ వంద సంవత్సరాలు పైబడిన వృద్ధురాలు కౌసల్యమ్మ ఆరోగ్యంగా ఉండడంతో కుటుంబీకులు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కౌకుంట్ల యువకులు



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో కౌకుంట్ల మండలానికి చెందిన యువకులు భారీ ఎత్తున తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఓటింగ్‌లో పాల్గొని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వామ్య పాలనలో భాగమైనందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ





**గద్వాల మేజర్ న్యూస్:** శాసన సభ ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రితి రాజ్ పట్టణము లోని బాయ్స్ హై స్కూలు, ఎంఏఎల్డి కళాశాల లో పోలింగ్ కేంద్రాల ను సందర్శించి పరిశీలించారు. విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ... ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛా యుతంగా వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది వారికి భద్రత కల్పిస్తూ, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, ఎన్నికల నిర్వహణ గురించి పలు సూచనలు చేశారు.

## మొదటిసారి ఓటు వినియోగించుకున్న యువతీ యువకులు





**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ నెంబర్ 147,148,149 లో ఓటు వినియోగిం చుకున్నారు. మేము మొదటిసారిగా ఓటు వినియోగిం చుకున్నందుకు చాలా అద్భుతంగా సం తోషంగా ఉందని వారు తెలిపారు. తెలం గాణ వ్యాప్తంగాఓటింగ్‌లో పాల్గొని ప్రజా స్వామ్య పాలనలో భాగమైనందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు.

## మొదటిసారి ఓటు వినియోగించుకున్న యువతి : ఉప్పరి సరస్వతి



**జోగులాంబ మేజర్‌న్యూస్:** గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో మహిళల కోసం మోడల్ పోలింగ్ కేంద్రం ఎర్రవల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల పోలింగ్ బూత్ నెంబర్ 15 లో ఓటు వినియోగించుకున్నాను చాలా అద్భుతంగా సంతోషంగా ఉందని తెలిపింది.

# నల్లమల్ల అటవీ ప్రాంతంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లపై చెంచు ఓటర్ల హర్షం

**- 9 ప్రత్యేక పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వహించిన ఎన్నికల సిబ్బంది**

**- అభినందనలు తెలిపిన ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్**





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నల్లమల అటవీ ప్రాంతంలో జీవనం గడుపుతున్న చెంచు గిరిజనులు తొలిసారి ఓటు హక్కు వినియోగించు కోవడానికి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకోవడంపై చెంచులు హర్షం వ్యక్తం చేశారు. చెంచు పెంటల్లో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల పరిధిలోని చెంచు ఓటర్లు మాట్లాడుతూ గతంలో దూర ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలకు దాదాపు 25 కి.మీ. దూరం వరకు కాలినడకన వెళ్లాల్సి రావడంతో అంతగా ఆసక్తి చూపేవారం కాదని తెలిపారు చెంచులు పూర్తి స్థాయిలో ఓటు హక్కును వినియోగించుకునేలా వారు నివాసం ఉంటున్న ప్రదేశంలోనే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఎన్నికల సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు లింగాల మండలంలో ఏడు, అమ్రాబాద్ మండలంలో రెండు కొత్త పోలింగ్ కేంద్రాలను అటవీ ప్రాంతంలోని చెంచు పెంటల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో చెంచు ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ చెంచు ఓటర్లకు ప్రత్యేక చొరవ తీసుకొని చెంచు ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాటు చేశారు. అందుకు ఎన్నికల సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులను తాత్కాలికంగా ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియను రికార్డ్ చేయించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చెంచు పెంటల్లో తొలిసారి ఏర్పాటు చేసిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా కొనసాగడంపై జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఎన్నికల సిబ్బందిని, ఓటు హక్కు వినియోగించుకున్న చెంచు ఓటర్లను అభినందించారు 9 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 290 మంది ఓటర్లు ఉండగా 75 శాతం మంది చెంచులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు నేతలు, ఏఎస్పీ రాములు ఓటింగ్ పై తనిఖీ





**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబ్‌పేట మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. మండలంలో ఎలాంటి వివాదాలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మహబూబ్నగర్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి తన గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు,యంపీపీ అనంతయ్య కారూరు గ్రామంలో జడ్పీటీసీ రవిందర్ రెడ్డి లింగం పల్లి గ్రామంలో పీఏసీఎస్ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు నవాబ్‌పేటలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో బీఆరెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తల, నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మా పార్టీ విజయం సాధిస్తుంది అంటే మా పార్టీ విజయం సాధిస్తుంది అని ఇరు పార్టీల నాయకులు ధీమా వ్యక్తంచేశారు. కొన్ని గ్రామాల్లో సామాన్య ప్రజలు సైతం కీలక నిర్ణయాలు తీసుకున్నారు అని విశ్వసనీయ సమాచారం వస్తుంది. మండలంలో రాజకీయ చర్చలపై భారీగా జనాల మాటలు వస్తుంది నిజమవుతుందా అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవేల అదే పరిస్థితి ఏర్పడితే జడ్చర్ల నియోజకవర్గంలో మార్పు కోసం ప్రజలే న్యాయ నిర్ణేతలు అని బావించ వచ్చు. లేదా అభివృద్ధి పనులు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే నాయకుడు ఎంఎల్ఏ లక్ష్మారెడ్డిని గెలుపిస్తారా అని డిసెంబర్ 3న వారి భవితవ్యం ఏమిటో తెలుసుకుందాం.

# ఓటు హక్కును వినియోగించున్న అభ్యర్థులు

**- అందరి కంటే ముందే ఓటు వేసిన కలెక్టర్, ఎస్పీలు**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి అసెంబ్లీ స్థానం నుంచి బరిలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ ఎస్, బీజేపీ అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షత కృష్ణ మూర్తి లు ఎన్నికల బూత్ కేంద్రానికి వెళ్లి ఓటు వేశారు. బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన సతీమణి సింగిరెడ్డి వాసంతి తో కలసి పట్టణంలో ని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల్లోని 119వ పోలింగ్ కేంద్రంలో తమ ఓటు ను వేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మేఘారెడ్డి పెద్ద మండలి మండలం లోని మంగంపల్లిలో 66వ బూత్ లో తన ఓటును వేశారు. బీజేపీ అభ్యర్థి అనుజ్ఞారెడ్డి పట్టణంలో ని కేడీఆర్ నగరంలోని ఎంఈఓ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు వినియోగించుకున్నారు. వీరంతా ఉదయం 7గంటలకే ఓటు వేశారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షత కృష్ణ మూర్తి లు వనపర్తి పట్టణం మర్రికుంట లోని 165వ పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. వివిధ పార్టీల అభ్యర్థులు తమ ఓటు హక్కు ను వినియోగించుకున్న తర్వాత వనపర్తి సెగ్మెంట్ లోని అన్ని మండల గ్రామాల్లో ఎన్నికల ప్రక్రియ ఎలా కొనసాగుతుందో తిరిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పార్టీ కార్యకర్తలను కలసుకుని ఓట్ల శాతం పెంచేందుకు కృషి చేయాలని చెప్పారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పీ రక్షణ కృష్ణ మూర్తిలు ఎన్నికల ను పారదర్శికంగా జరిగేందుకు పోలింగ్ కేంద్రాల్లో సందర్శించారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే అభ్యర్థులు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాల్పేట మండలంలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థులు మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు బి ఆర్ ఎస్ అభ్యర్థి మంత్రి నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూ డి మెగా రెడ్డి పరిశీలించారు గోపాల్పేట తో పాటు రేవల్లి మండలాలను గ్రామాలు పరిశీలించారు ఈ సందర్భంగా ఎవరి ధీ మ వారు గెలుస్తున్నామని చెప్పారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కౌకుంట్ల మండలానికి చెందిన యువకులు భారీ ఎత్తున తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఓటింగ్ లో పాల్గొని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వామ్య పాలనలో భాగమైనందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండలంలోని కంబలాపూర్, తాటిపాముల, నగరాల, తాండ, నాగసానిపల్లి, వెంకటాపురం, జానంపేట, షేర్ పల్లి పలు గ్రామాలలో శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి. పలు గ్రామాల ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పలు ప్రాంతాల నుంచి వాళ్ళ సొంత గ్రామాలకు చేరుకున్నారు. మండలం మొత్తంగా పలు గ్రామాలలో ఎక్కువ శాతం లో పోలింగ్ నమోదయింది. శ్రీరంగాపురం 3724/4946 75.30%, నాగసానిపల్లి 809/906 90%, జానంపేట 1186/1388 85.50%, కంబల్లాపురం 1629/2021 81%, తాటిపాముల 1842/2281 81%, వెంకటాపురం 1300/1625 80%, నాగరాల 80%, షేర్ పల్లి 85% గా నమోదయింది.

## వంగూరు చారగొండ మండలాలలో ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు



**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు జరిగాయి. ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో మహిళలు పురుషులు పూర్తిస్థాయిలో వినియోగించుకున్నారు. మండలంలో 32725 ఓటర్లు ఉండగా అందులో 27,384 ఓట్లు పోలింగ్ కాగాపోలింగ్ 84% అయినట్లు ఎన్నికల అధికారి కిరణ్మయి తెలిపారు. కాగా చారగొండ మండలంలో 12,817ఓటర్లు అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోఉండగా అందులో 85శాతంపోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారి జయసుధ తెలిపారు.

# ప్రశాంతంగా పోలింగ్

**- మండలంలో 84% పోలింగ్ నమోదు - 201 పోలింగ్ కేంద్రంలో మొరాయించిన ఈవీఎం**

**- ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ అభ్యర్థి జిఎంఆర్**





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.మండలంలోని 36 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది.మండల కేంద్రంలోని 201 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం గంటన్నర పాటు మొరాయించడంతో అధికారులు సరిచేసి యధావిధిగా పోలింగ్ ను కొనసాగించారు.మండలంలో 29వేల 817 ఓటర్లకు గాను 25 వేల 16 ఓట్లు పోలయ్యాయని మండల తహసిల్దార్ కృష్ణయ్య తెలిపారు.4801 ఓట్లను వినియోగించుకోలేదు.వీటిలో 12,595 మహిళలు, 12,421 పురుషులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండలంలో 84% పోలింగ్ నమోదు అయినట్లు ఆయన తెలిపారు.మండల కేంద్రం లో 202 పోలింగ్ కేంద్రంతో పాటు ఉంద్యాల, పల్లమర్రి గ్రామాలలో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.పల్లమర్రి గ్రామంలో పోలింగ్ మందకొడిగా సాగింది. ఆ గ్రామంలో 1200 మంది ఓటర్లకు గాను ఒకే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.ఆ గ్రామంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఓటర్లు కోరుతున్నారు.వికలాంగులు, వృద్ధులను పోలింగ్ కేంద్రాల వద్దకు వాలంటీర్లు వీల్ చైర్ లో తీసుకెళ్లారు.

**ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు..** మండల కేంద్రంలో 201 పోలింగ్ కేంద్రంలో జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి తన స్వగ్రామమైన దమగ్నాపూర్ లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మండలంలోని ఆయా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు. మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్..






**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చితమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువతీయువకులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం వరకు కొనసాగింది. పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. జిల్లా జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని ఎమ్మెల్యే బరిలో ఉన్న అభ్యర్థులు పరిశీలించారు. సాయంత్రం 5 గంటల వరకు గద్వాల 71.23 శాతం, అలంపూర్ 76.16 శాతం పోలింగ్ నమోదైంది. ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంది. ప్రజా తీర్పు ఎలా ఉంటుందనే దానిపై సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

**- సౌకర్యాల లేమితో ఇబ్బందులు..** జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల లేమితో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు కేంద్రాల్లో మంచినీటి సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుకొన్నారు. పోలింగ్ కేంద్రానికి ఓట్ల సరళిని పరిశీలించేందుకు వచ్చిన బిఆర్ఎస్ ఎమ్యెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో తాగు నీటిని ఏర్పాటు చేయాలని ఇతరులు సమస్యను ఏకరువు పెట్టారు. అలాగే ప్రతి కేంద్రం వద్ద కేవలం ఒక్కటే వీల్ చైర్ ఉండటంతో వీల్ చైర్ కోసం వృద్ధులు, వికలాంగులు వేచి ఉండాల్సి వచ్చింది. అలాగే జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్డి ప్రభుత్వ కళశాలలో సాంకేతిక లోపం వల్ల ఈవీఎంలు కొంది సేపు మొరాయించినట్లు తెలిపారు.

## ప్రశాంతంగా అసెంబ్లీ ఎన్నికలు : 75% ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు





**ఆత్మకూర్ మేజర్ న్యూస్ :** మక్తల్ శాసనసభ నియోజకవర్గ అభ్యర్థుల ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికలలో నిలిచిన అభ్యర్థుల తరపున పలు రాజకీయ పార్టీల నాయకులు ఎత్తుగడలతో ఓటర్లను ప్రభావితం చేశారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం ఐదు గంటల సమయంలోనే పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు తమ తమ ఓటు హక్కును సద్వినియోగపరచుకున్నారు. మండలంలో గ్రామాలు పట్టణాల్లో పలు సెంటర్ల లో ఎలక్షన్ ఓటింగ్ మిషన్ లు నెమ్మదిగా పనిచేయడం వలన ఓటర్లు గంటల తరబడి నిలిచి ఉండడంతో అసహనం వ్యక్తం చేశారు.. మండలంలో 75% ఓటింగ్ ఓటింగ్ జరిగినట్లు ఎలక్షన్ అధికారి తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా కుర్చీ రిక్షాలు ఏర్పాటు చేయడంతో వికలాంగులు వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

***పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ సీఐ కెఎస్ రత్నం..*** మండల పరిధిలోని 35 పోలింగ్ కేంద్రాల వద్ద స్థానిక కేంద్ర పోలీస్ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని సీఐ కెఎస్ రత్నం తెలిపారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద కట్టుదిద్దమైన భద్రత ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.



VOTE

## ఓటు హక్కును వినియోగించుకున్న పార్టీల అభ్యర్థులు ముఖ్య నేతలు







కూకట్ పల్లి, మేజర్ న్యూస్: గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం చెందిన పలువురు నాయకులు కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూకట్ పల్లిలో ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆయన సతీమణి వడ్డేపల్లి యామిని వివేకానంద నగర్ డివిజన్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బాలనగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బాలాజీ నగర్ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు, మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ , ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు సతీ సమేతంగా కెపిహెచ్బి కాలనీలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, తదితరులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి : ఆశిష్ గౌలికర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :

మలక్ పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ సిల్వర్ డ్రాప్ స్కూల్ పోలింగ్ స్టేషన్లో ఓటు హక్కును వినియోగించుకున్న సైదాబాద్ బీజేవైఎం కన్వీనర్ గౌలికార్ ఆశిష్. ప్రజా స్వామ్యం పై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాస్వామ్యం ను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆశిష్ తెలిపారు.

### ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ :ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కోన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. గురువారం గాజులరామారం తత్వ గ్లోబల్ స్కూల్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ బైక్ పై వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు వేయడం మనందరి హక్కు మాత్రమే కాదని, అది మన బాధ్యత అని అన్నారు. తన గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి డివిజన్ పరిధిలోని సరోజినీ దేవి మహిళా మండలి భవన్ బూత్ నంబర్ 312లో ఓటు వేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఆయన పిలువునిచ్చారు. ప్రజల చేతిలో ఉన్న వజ్రాయుధమైన ఓటును వినియోగించుకుంటేనే ఉజ్వల భవితకు బంగారు బాటలు వేసుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకొని సుపరిపాలన అందించే నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు.



చిత్రపురి కాలనీ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న చిత్రపురి సొసైటీ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని . జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

### సాగర్ కాంప్లెక్స్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న కౌలె జగన్నాథం



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.



యూసుఫ్ గూడా డివిజన్ వేంకటగిరి బూత్ నెంబర్ 178,179, 180 లలో సేవలందిస్తున్న బీజేపీ నాయకులు సిహెచ్ రాజేందర్ బృఎందం. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ 9వ ఫేస్ మహిళా మండలి బిల్డింగ్ లో తన ఓటు హక్కును కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు విని యో గించు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియో గించు కోవాలని ఓటు మన భవిష్యత్తు నిర్ణయిస్తుందని అన్నారు.



రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా వివేకానంద నగర్ లోని క్లబ్ హౌస్ లోని పోలింగ్ కేంద్రంలో కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీ వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



వేంకటగిరి వాల్టర్ మెమోరియల్ హై స్కూల్ లో ఓటు వేసిన వి.రమేష్ యాదవ్, చక్రి తదితరులు. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకృాఎష్ణ నగర్ అమరావతి స్కూల్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న యూసుఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ . జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



అంబరపేట నియోజకవర్గం, నల్లకుంట డివిజన్ లోని న్యూ నల్లకుంట లో గురువారం ఓటు హక్కును వినియోగించుకున్న అంబరపేట సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు దంపతులు



ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తో మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ మండల పరిషత్ పాఠశాల తిరుమల నగర్ లో తల్లీ సుశీలమ్మతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు వంజరి ప్రవీణ్.

### ముషీరాబాద్‌లో పోలింగ్‌శాతం 40.28 నమోదు..

ముషీరాబాద్ నియోజకవర్గంలో 40.28 శాతం ఓట్లు పోలయ్యాయి. ఇంకా ఈ శాతం పెరిగే అవకాశం ఉంది. ఉదయం11గంటలకు 10.54శాతం పోలింగ్ శాతం తో ఉన్న పోలింగ్ 2గంటలకు 17.38 వరకు వచ్చింది. కానీ ఓట్లపోలింగ్ ముగిసే సమయానికి 40.28వరకు పెరగడం విశేషం.లె క్కలు పూర్తి అయ్యాక పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు పేర్కొంటున్నారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బాలనగర్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య బూత్ నెం 59 హోలీ మేరీ స్కూల్ ఫిరోజ్ గూడలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



తమ ఓటు హక్కును వినియోగించుకున్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్, తన యుడు అసద్. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



రహ్మత్ నగర్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న కంటెస్టెడ్ కార్పొరేటర్ భవాని శంకర్. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



యూసుఫ్ గూడా లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపేంద్ర రెడ్డి . జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



గాంధీనగర్ డివిజన్లోని బూత్ నంబర్ 2 లేబర్ ఆఫీస్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠాగోపాల్ ముషీరాబాద్/మేజర్ న్యూస్



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట విజేత జూనియర్ కాలేజ్ లోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్లో ఓటు హక్కును బిజెపి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి పట్లోళ్ల సాయినాథ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకున్నారు. అనంతరం సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రంగారావు రోజా దేవి తనయుడు ఓటు హక్కును తన తండ్రి మాధవరం రంగారావుతో కలిసి ఓటు వేశారు.



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు మాతృాఎమూర్తి ఆశీర్వాదం తీసుకున్న అనంతరం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## జల్ పల్లిలో ప్రశాంతంగా పోలింగ్ - 28వార్డులలో 55శాతం జరిగిన పోలింగ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్30):జల్ పల్లి మున్సిపాలిటీలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా పహాడీ షరీఫ్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఉదయం ఏడు గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు జరిగింది.


కొన్నిచోట్ల మాత్రం సమయం ముగిసిన క్యూ లైన్ లలో ఓటర్లు వేచి ఉన్నారు. పోలింగ్ ఉదయం ప్రారంభమైనప్పుడు ఓటర్లు పెద్దగా పోలింగ్ కేంద్రాలలో కనిపించలేదు.కానీ మధ్యాహ్నం నుంచి ఓట్లు వేయడానికి ఎక్కువమంది రావడంతో క్యూ లైన్ లు నిండిపోయాయి. ఉదయం 10:గంటల వరకు 15 శాతం జరిగిన పోలింగ్, 12 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 55శాతం పోలింగ్ జరిగింది. ఉదయం 9 గంటల వరకు పెద్దగా కనిపించని ఓటర్లు,12 తర్వాత అందరూ ఒక్కసారిగా రావడంతో గంటల కొద్ది లైన్ లో వేచి ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది.

బిజెపి,బిఆర్ఎస్ మధ్య చెదురుమధురు సంఘటన జరిగిన పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగింది.జల్ పల్లి మున్సిపాలిటీలో మొత్తం 28 వార్డులలో 73 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 55శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు.పహాడీ షరీఫ్, కొత్తపేట్, షాహినగర్, వాదే ముస్తఫా లో 45శాతం పోలింగ్ జరగగా, శ్రీరామ కాలనీ,జల్ పల్లి గ్రామంలో 55శాతం పోలింగ్ జరిగింది.

# కొత్తూరు మండలంలో 78 శాతం పోలింగ్

### ఎన్నికల్లో విజయం ఏ పార్టీని వరించనుందోనంటూ మండలంలో మొదలైన ఉత్కంఠ

### మండలంలో పెరిగిన ఓటింగ్ శాతం - కాంగ్రెస్‌కు అనుకూలమంటున్న సర్వేలు





కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 30): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం కొత్తూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని 27 పోలింగ్ బూతులలో పోలింగ్ ప్రక్రియ సాఫీగా సాగింది. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాలను ఉదయం ఐదున్నర గంటల నుండి ఎన్నికల అబ్జర్వర్ చంద్రకాంత్‌దాంగే, శంషాబాద్ డిసిపి కె. నారాయణరెడ్డిలు సందర్శించి పర్యవేక్షించడంతో ఓటర్లు. పోలింగ్ కేంద్రాలకు చేరుకుని స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా ఇటీవల ఓటుహక్కును పొంది తొలిసారి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్న యువత ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. బుధవారం సాయంత్రమే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది, గురువారం ఉదయాన్నే పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేసి, మాక్ పోలింగ్ నిర్వహించి, ఓటింగ్‌ను మొదలుపెట్టారు. గురువారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగాల్సి వుండగా కొన్ని పోలింగ్ బూతుల్లో సాయంత్రం 6-30 గంటలవుతున్నా కూడా పోలింగ్ కేంద్రాల ఆవరణలో ఓటర్లు బారులు తీరి కనిపించారు. 5గంటల లోపు పోలింగ్ బూత్ ఆవరణలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు టోకెన్లు ఇచ్చి అనుమతించారు. సాయంత్రం 6-30 గంటల వరకు కొత్తూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని పోలింగ్ బూతుల్లో 78 శాతం ఓటింగ్ నమోదయింది. ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతున్నందున మండల వ్యాప్తంగా తుది ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది.గురువారం మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిలు వేరు వేరుగా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

# చెదురుముదురు సంఘటనలతో ముగిసిన పోలింగ్





మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 30) : రాష్ట్ర వ్యాప్తంగా నిన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సజావుగా సాగిన, మండలంలో మాత్రం అక్కడక్కడా చెదురుముదురు సంఘటనలు చోటు చేసుకున్నాయి. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు, తాళ్లపల్లి గూడ, బండలేమూర్, చెన్నారెడ్డి గూడ గ్రామాలలో పోలీసులు లాఠీ ఝులిపించారు. మండల కేంద్రంలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద గుమిగూడిన వివిధ పార్టీల నాయకులను పోలింగ్ కేంద్రానికి దూరంగా వెళ్లాలని పోలీసులు ఆదేశించిన వినకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 10 గంటల వరకు మందకొడిగా సాగిన ఆ తర్వాత ఊపందుకుంది. నోములలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్లి ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు వారితో వాగ్వాదానికి దిగడంతో పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 30): కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు వద్దేపల్లి రేవంత్‌రెడ్డి, సర్పంచ్ ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి, అంజిరెడ్డి, జంగారెడ్డి, యాదిరెడ్డి,జంగారెడ్డి, మహిపాల్‌రెడ్డి, యాదిరెడ్డిలు ఓటు వినియోగించుకున్నారు.

## ఉత్సాహంతో ఓటుహక్కు వినియోగించుకున్న కొత్త ఓటర్లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 30):మాడ్గుల మండలంలోని 33 గ్రామపంచాయతిల పరిధిలోని గ్రామాలు, తాండాలలో కొత్తగా ఓటుహక్కు పొందిన యువతీ, యువకులు గురువారం అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా హైద్రాబాద్, ఇబ్రహీంపట్నం తదితర పట్టణాల్లో విద్యాభ్యాసం చేస్తున్న 18యేండ్లు నిండి ఓటుహక్కు పొందిన పలువురు విద్యార్థినీ, విద్యార్థులు స్వగ్రామాలకు చేరుకొని ఓటుహక్కును సద్వినీయోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిజాయితి కలిగిన పాలకులను ఎంచుకునేందుకు ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని, ఈ ప్రాంత అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తారన్న నమ్మకం కల్పించినవారికే తాము తొలిసారిగా ఓటువేసినట్లు చెప్పారు.

## నేను ఓటు వేశా మీరు వేయండి - వేయించండి

### బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబరు 30):నేను ఓటు వేశా మీరు వేయండి వేయించలని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గురు వారం నాదర్ గుల్ అంబేద్కర్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో 286 బూత్ లో ఓటు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ సమయం వృథా కాకుండా ఓటు వేసి వృద్ధులు, వికలాంగులకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రశ్నించే గుణం, స్వాతంత్ర్య ఫలాలు అనుభవించే హక్కు ఉంటుందని అందెల శ్రీరాములు అన్నారు.బాధ్యతగా ఓటు వేసి పోలింగ్ శాతం పెంచి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా ఉండాలని శ్రీరాములు యాదవ్ ఆకాంక్షించారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక్క ఇంట్లో ఓట్లు జంబ్లింగ్ అయ్యాయని చెప్పడానికి నిదర్శనం.. తన సతీమణి అండాలు ఓటు ఒకదగ్గర... నాదీ ఒకదగ్గర వచ్చిందన్నారు.ఓటర్లు అప్రమత్తంగా ఉండి పోలింగ్ బూత్ ను తెలుసుకుని తప్పకుండా గుర్తింపు కార్డును వెంట తీసుకెళ్లాలని సూచించారు.

# శాసనసభ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

## - కలెక్టర్ చొరవతో తొలిసారి ఓటు వేసిన ఆదివాసీ చెంచు గిరిజనులు



**లింగాల, మేజర్ న్యూస్:** శాసనసభ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ గురువారం మండలంలో ప్రశాంతంగా జరిగింది. మండలంలో 34 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నాగరిక జీవనానికి దూరంగా నల్లమల లోతట్టు అటవీ ప్రాంతంలో జీవనం సాగిస్తున్న ఆదివాసి చెంచు గిరిజన ఓటర్ల సౌలభ్యం కోసం అదనంగా ఏడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో 30,063 మంది ఓటర్లు ఉండగా వారిలో మహిళలు 15,086 మంది పురుషులు 14,976 మంది థర్డ్ జెండర్ ఒకరు ఉన్నారు. కాగా నేడు అధికారుల పర్యవేక్షణ పోలీసుల బందోబస్తు నిఘాల మధ్య పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కాగా మొదట్లో అందుకోడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం ఊపందుకుంది. సాయంత్రం నిర్ణీత గడువు 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరడంతో లింగాల, అంబటిపల్లి తదితర పోలింగ్ కేంద్రాలలో క్యూలో నిలుచున్న వారికి ఓటు వేయడానికి అధికారులు అనుమతిచ్చారు. సీఐ అనుదీప్ పర్యవేక్షణలో ఎస్ఐ శ్రీనివాస్ పటిష్టమైన పోలీస్ పహారా మధ్య మండలంలో పోలింగ్ సాఫీగా సాగింది. ఎన్నికల సెక్టర్ అధికారిని ఎంపీడీవో గీతాంజలి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తూ ఎన్నికల సిబ్బందికి ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు తీసుకున్నారు. మొదటిసారి హక్కు పొందిన ఓటర్లు ఓటు వేయడానికి ఆసక్తి కనబరిచారు. మహిళలు అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి క్యూలో నిల్చలేక కింద కూర్చొని మరీ ఓపికతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు సైతం వీల్ చైర్ లో వచ్చి ఓటు వేశారు. కొత్తగా ఓటు కార్డులను జారీ అయిన లిస్టులో పేరు లేకపోవడంతో ఎన్నికల సిబ్బంది వారికి ఓటు వేయడానికి నిరాకరించడంతో నిరాశతో వెనుతిరిగారు. ఓటు అంటే తెలియని నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గిరిజనులు స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్ళ తర్వాత తొలిసారిగా నేటి సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ చొరవతో వినియోగించుకున్నారు. ఓటు హక్కు పై సరైన అవగాహన లేక వసతులు లేక దూర ప్రాంతంలో పోలింగ్ కేంద్రం ఉండడం చేత చాలామంది ఆదివాసి చెంచు గిరిజనులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఆసక్తి చూపేవారు కాదు. కానీ కేంద్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని చెంచు గిరిజనులకు అందుబాటులో మండలంలో ఈర్లపెంట, సంగడి గుండాలు, మేడిమల్కాల తదితర గూడాలతో ఏడు ఓటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో చెంచు గిరిజనులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని సంబర రపడ్డారు. చెంచు గిరిజనులు ఓటు వేయడానికి మౌలిక వసతులను కల్పించడం పట్ల చెంచు గిరిజన హర్షం వ్యక్తం చేస్తూ ఓటు వేయడానికి ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్కు చెంచులు కృతజ్ఞతలు తెలిపారు.











## కేఎల్ఐ కాలవలో పడి వ్యక్తి మృతి కేసు నమోదు



రేవల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలో మండల కేంద్రం నుండి తలువునూరు గ్రామానికి వెళ్ళే రహదారి లో ఉన్న కే ఎల్ ఐ కాలవలో ఓ వ్యక్తి గల్లంతై మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై శివకుమార్ వివరాల ప్రకారం రేవల్లి మండల కేంద్రానికి చెందిన దాది రాజు(38) సం అనే వ్యక్తి బుధవారం ఉదయం ఇంట్లో వారికి తనకు పని ఉంది అని చెప్పి ఇంటి నుండి వెళ్ళాడు. మధ్యాహ్నం సమయంలో తలుపునూరు గ్రామ శివారులో ఉన్న కే ఎల్ ఐ కాలువ వద్ద వ్యక్తి కాల్వలోకి దిగుతుండగా తలపునూరు గ్రామానికి చెందిన ఓక వ్యక్తి రేవల్లి లో తనకు తెలిసిన వ్యక్తికి సమాచారం ఇవ్వగా వరువచ్చి కాలువలో వెతికారు కానీ ఆచూకీ లభించలేదు, రాజు ఇంటికి సాయంత్రం వరకు తిరిగి రాకపోయే సరికి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, సమీపంలో ఉన్నటువంటి బంధువులలో ఇండ్లలో వెతికిన ప్రయోజనం లేకపోవడం,ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కే ఎల్ ఐ కాల్వ వద్ద ఉన్న దుస్తుల ఆధారంగా ఇతను దాది రాజుగా గుర్తించరు, కానీ రాత్రి అయిన ఆచూకీ లభించలేదు,కాగా గురువారం కూడా గాలింపు చర్యలు చేపట్టగా సమీపంలో అతని ముత్రదేహం లభించింది,రాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఆసుపత్రికి తరలించారు, ఈ సంఘటన పై రాజు తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్





**అల్లంపూర్ మేజర్ న్యూస్:** గురువారం రోజు జరిగిన అల్లంపూర్ నియోజకవర్గం లోని 290 పోలింగ్ స్టేషన్లలో ప్రశాంతంగా ముగిసినట్లు ఆర్ ఓ డి చంద్రకళ తెలిపారు. నియోజకవర్గంలోని పోల్ సమయం ముగిసే నాటికి మొత్తం 76.16% నమోదయిందని ప్రశాంతంగా జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో ఉదయం నెమ్మదిగా మొదలై 11 గంటలకు 29.78% పోలింగ్ నమోదు కాగా మధ్యాహ్నం ఒంటిగంటకు 49.8% మూడు గంటలకు 63.38% గుంజుకుందని మొత్తం 290 పోలింగ్ కేంద్రాలలో ఐదు గంటల సమయానికి 76.16 హెూల్ శాతం నమోదయిందని అన్నారు సాయంత్రం ఐదు గంటల లోపు వివిధ పోలింగ్ స్టేషన్లో లోపల క్యూ లైన్ లో ఉన్నవారికి ఓటింగ్ అవకాశం కల్పించామని తెలిపారు.



**మొరాయించిన ఈవీఎంలు..** అల్లంపూర్ మున్సిపాలిటీలోని జడ్పీహెచ్ఎస్ హరిజనవాడ పాఠశాలలోని 72 పోలింగ్ బూతులు మొరాయించడంతో ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు చాలా ఇబ్బంది పడ్డారు. అధికారులు మరో ఈవీఎం ను ఏర్పాటు చేసి ఓటర్లు ఇబ్బంది పడకుండా సవ్యంగా ఓటు వేసేందుకు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ఆయా మండలాలలో ఉన్న గ్రామాల ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ప్రశాంతంగా వేసుకోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని పోలింగ్ స్టేషన్లో వృద్దులు వికలాంగులు ఓటు వేయడానికి నేను సైతం అంటూ ముందుకు రావడంతో ఆయా పోలింగ్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సిబ్బంది చేత చైర్ కుర్చీలో కూర్చోబెట్టుకుని ఓటు వేసే అవకాశం అధికారులు కల్పించడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఐజలోని ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి ఓటు వేస్తున్న కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పీ రవి డిఎస్పి లింగయ్య తన పోలీస్ బందోబస్తు నియోజకవర్గంలోని భారీ బంధ బస్సు ఏర్పాటుచేసి పోలింగ్ ప్రశాంతంగా మోసే విధంగా ఏర్పాటు చేయడంతో ప్రజలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



అల్లంపూర్ మండలంలోని 14 గ్రామాలలో పోలింగ్ బూత్లలో ఓటర్లు తమ ఓటు హక్కును ఇలాంటి ఇబ్బందులు పడకుండా ఆయా పార్టీల నాయకుల ఒత్తిడి లేకుండా అల్లంపూర్ ఎస్సై రమేష్ పోలీస్ సిబ్బందితో ఎప్పటికప్పుడు తగిన సమాచారం అందుకుంటూ ఓటర్లు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం సంతోషకరమని ఓటర్లు వర్షం వ్యక్తం చేశారు. మండలంలోని ఎనిమిది సమస్యాత్మక పోలింగ్ బూతులలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించే విధంగా ఏర్పాటు చేయడం సంతోషకరమని ఎస్ఐ రమేష్ ను అభినందించారు.